దద్దాల ప్రత్యేక పూజలు


ఆలయంలో పూజల్లో పాల్గొన్న దద్దాల

హనుమంతునిపాడు: మండలంలోని ఎలికవారిపల్లిలో సీతారాముల స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన విగ్రహ ప్రతిష్టలో వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా స్వామికి పూజలు చేశారు. పార్టీ మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వేశపోగు గురుప్రసాదు, నాయకులు గండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, కస్తాల బాలాజీ, ఎలిక తిరుపతయ్య, వనుకూరి రామిరెడ్డి, ఎలిక శ్రీనివాసులు, గురువయ్య, తిరుపతయ్య, ఎం.వెంకటేశ్వర్లు, ఎలిక వెంకటేశ్వర్లు, వెంకటనారాయణ, నాగిరెడ్డి, ఏడుకొండలు, సర్పంచ్ స్వర్ణ తదితరులున్నారు.

రామానాయక్ సేవలు మరువలేనివి

పామూరు: ఫ్రెండ్లీ పోలింగ్‌తో మెరుగైన పోలీస్‌సేవలు ప్రజలకు అందించి మన్ననలు పొందిన వ్యక్తి సీఐ రామానాయక్ అని కనిగిరి డీఎస్పీ ఆర్.రామరాజు అన్నారు. గుంటూరు జిల్లా వట్టిచెరుకు బదిలీపై వెళ్లిన సీఐ ఎం రామానాయక్‌ను

మంగళవారం రాత్రి డీఎస్పీ, కనిగిరి సీఐ, ఎస్సైలు సన్మానించారు. కనిగిరి సీఐ వెంకటేశ్వరరావు, ఎస్సైలు పామూరు యం.సైదుబాబు, సీఎస్పురం బి.ప్రేమ్‌కుమార్, కనిగిరి త్యాగరాజు, పీసీపల్లి రమేష్‌బాబు, సింగిల్‌విండో మాజీ చైర్మన్‌లు బైరెడ్డి జయరామిరెడ్డి, బోయళ్ల నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన శిక్షణ తరగతులు

హనుమంతునిపాడు: సర్పంచులు, కార్యదర్శులకు మూడు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు బుధవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఎంపీడీఓ కె.లలిత మాట్లాడుతూ సర్పంచ్‌లు పంచాయతీల అభివ ద్ధిపై ప్రత్యేక దృ ష్టి సారించాలన్నారు. పంచాయతీల అభివృ ద్ధి ప్రణాళిక తయారీని కార్యదర్శులు, సర్పంచ్‌లు సమష్టిగా తయారు చేయాలన్నారు. ఏఓ క్రిష్టారావు, ఈఓఆర్డీ షేక్ షరీఫ్, కార్యదర్శులు సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

హనుమంతునిపాడు: పర్యావరణ పరిరక్షణ బాధ్యతగా తీసుకొని విద్యార్థులంతా మొక్కలు నాటి సంరక్షించాలని బీజేపీ జిల్లా ఆర్‌టీఐ కన్వీనర్ గొట్టిముక్కల నరసింహులు, జిల్లా ప్రధాన కార్యదర్శి నరాల శ్రీనివాసులు అన్నారు. స్వచ్ఛభారత్‌లో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 100 మొక్కలు నాటారు. పాఠశాల హెచ్‌ఎం బి.శ్రీనివాసులు, బీజేపీ నాయకులు త్రిమూర్తులు, ఎం.వెంకటరెడ్డి, తిప్పలూరి శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బడిఈడు పిల్లలను పనిలో పెట్టుకుంటే శిక్షార్హులు

కనిగిరి రూరల్: బడి ఈడు పిల్లలను పనిలో పెట్టుకున్నా.. పనికి పంపించినా చట్టరీత్యా నేరమని అసిస్టెంట్ లేబర్ అధికారి సుబ్బారాయుడు అన్నారు. బాల కార్మిక వ్యవస్థ నుంచి పిల్లలకు స్వేచ్ఛలో భాగంగా పట్టణంలో కార్మిక శాఖ, మండల న్యాయ సేవాధికార సంస్థ, పోలీస్ శాఖ, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 14 ఏళ్ల లోపు పిల్లలను పనిలో పెట్టుకుని పనిచేయించడం చట్టరీత్యా నేరమన్నారు. ఎక్కడైనా బాలల హక్కులకు భంగం కలిగితే 1098, 112, 100, 18001027222 ఫోన్ నంబర్లకు కాల్ చేయాలని బాలలకు రక్షణ, భద్రత కల్పిస్తామన్నారు. స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మంద్రు రమేష్, మందు ప్రవీణ్, నవకుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

16 మంది రక్తదానం

హనుమంతునిపాడు: స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకొని స్థానిక పీహెచ్‌సీలో ప్రత్యేక రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరంలో 16 మంది రక్తదానం చేశారు. మెడికల్ ఆఫీసర్ డి.సందీప్ కుమార్ ఆధ్వర్యంలో మార్కాపురం రక్త నిల్వ కేంద్రంలో శిబిరం నిర్వహించారు. రక్తదాన శిబిరాన్ని ఎంపీడీఓ కె.లలిత పరిశీలించారు. ఏఓ క్రిష్టారావు, సీహెచ్‌ఓ కేవీ చెన్నయ్య, విక్రమ్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రధాన దర్వాజా ఏర్పాటు

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని శీలంవారిపల్లె, కోవిలంపాడు, సీఎస్‌పురం కూడలిలో వైఎస్సార్ సీపీ నాయకులు, కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు నిర్మిస్తున్న శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రధాన దర్వాజా ఏర్పాటు కార్యక్రమం బుధవారం వేదమంత్రాల నడుమ నిర్వహించారు. అర్చకులు వేదమంత్రాలతో కదిరి బాబూరావు, కదిరి రాణి దంపతులతో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కదిరి భువనేష్, అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు చందు శ్రీనివాస్ మాధవి దంపతులు, కదిరి రమణయ్య, రమణమ్మ, ఉపసర్పంచ్ టి.బాబు, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

కొండపి సీఐగా సోమశేఖర్

కొండపి(సింగరాయకొండ): కొండపి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా జి.సోమశేఖర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. చీరాల టూటౌన్లో విధులు నిర్వర్తిస్తున్న ఆయన సాధారణ బదిలీల్లో భాగంగా కొండపిలో నియమితులయ్యారు. సర్కిల్ పరిధిలో ట్రాఫిక్ సమస్య, శాంతిభద్రతలపై దృష్టి సారిస్తానని పేర్కొన్నారు. నూతన సీఐని కొండపి ఎస్సై కృష్ణ బాజీబాబు, మర్రిపూడి ఎస్సై శివ బసవరాజు, పొన్నలూరు ఎస్సై రాజేష్ మర్యాదపూర్వకంగా కలిశారు.

డిప్యూటీ డీఈఓగా బాధ్యతల స్వీకరణ

కనిగిరి రూరల్: స్థానిక ఎమ్మార్సీలో ఉప విద్యా శాఖాధికారి కార్యాలయాన్ని బుధవారం ప్రారంభించారు. ఇన్‌చార్జి డిప్యూటీ డీఈఓగా చంద్రమౌళీశ్వరరావు కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. కనిగిరి రెవెన్యూ డివిజన్ కేంద్రమైన నేపథ్యంలో నూతనంగా కనిగిరికి ఉప విద్యా శాఖ కార్యాలయాన్ని మంజూరు చేశారు. ఎంఈఓలు డీవీ సుబ్బారావు, యువీ నారాయణరెడ్డి, దేవిరెడ్డి రామిరెడ్డి, రాజాల కొండారెడ్డి, పెద్దిరాజు, రమణయ్య, సంజీవి, శ్రీనివాసాచారి, కరుణ కుమారి, ప్రసాద్‌రావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

400 అడుగుల తిరంగాతో ర్యాలీ


సింగరాయకొండలో 400 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ

సింగరాయకొండ: మండలంలోని మూలగుంటపాడు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో బుధవారం 400 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. సుమారు 1,500 విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు. విద్యార్థినులు భరతమాత వేషధారణలో అలరించారు. ఇన్‌చార్జి ఎంపీడీఓ బీవీ నరసింహమూర్తి, పంచాయతీ కార్యదర్శి రామారావు, ఇన్‌చార్జి హెచ్‌ఎం హరేరామ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ జాతీయభావాన్ని అలవర్చుకోవాలి

సింగరాయకొండ/టంగుటూరు: ప్రతి ఒక్కరు జాతీయభావాన్ని అలవర్చుకుని దేశ సమైఖ్యతకు కృషి చేయాలని ఇన్‌చార్జి ఎంపీడీఓ బీవీ నరసింహమూర్తి పేర్కొన్నారు. స్థానిక ఐకేపీ కార్యాలయం ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఏపీఎం జయరాజ్, చిమట సుధాకర్, సీసీలు, వీఓఏలు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

కొండపి మండలంలోని కె.ఉప్పలపాడులో బుధవారం తిరంగా ర్యాలీ నిర్వహించారు. పాఠశాల నుంచి ప్రారంభమైన ర్యాలీ గ్రామమంతా సాగింది. హెచ్‌ఎం సూసన్నకుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దేశ అభ్యున్నతిని కాపాడాలి

ప్రతి ఒక్కరూ భారతదేశ అభ్యున్నతిని కాపాడాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా తూర్పునాయుడుపాలెంలోని మంత్రి నివాసంలో జాతీయ జెండా ఊపి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీఓ

కొండపి(సింగరాయకొండ): కొండపి ఎంపీడీవోగా ఎంవీ రమణమూర్తి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల నేపథ్యంలో బాపట్ల జిల్లా కర్లపాలెం మండలానికి బదిలీపై వెళ్లిన ఆయన సాధారణ బదిలీల్లో భాగంగా యథాస్థానానికి వచ్చారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బందితో వేర్వేరుగా సమావేశం నిర్వహించారు. కార్యాలయ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.